## క్లుప్తంగా

### నేడు ఉచిత కంటి వైద్యశిబిరం

గరుగుబిల్లి: మండలంలోని రావుపల్లి సత్యసాయిబాబా మందిరం ఆవరణలో మంగళవారం ఉదయం వైఎస్సార్ కంటి వెలుగు శిబిరాన్ని నిర్వహించనున్నట్లు ఆశయ హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. విశాఖపట్నం శంకర్ ఫౌండేషన్ వైద్యులు రోగులకు ఉచితంగా కంటి పరీక్షలు చేయడంతో పాటు శస్త్రచికిత్సలకు ఎంపిక చేస్తారన్నారు. కంటి సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న వారు ఆరోగ్యశ్రీ కార్డు, ఆధార్‌కార్డు వెంట తీసుకుని శిబిరానికి హాజరుకావాలని కోరారు. మరిన్ని వివరాలకు 99592 30709 నంబరులో సంప్రదించాలన్నారు.

### సందడిగా పాఠశాల వార్షికోత్సవం



ఆకట్టుకున్న విద్యార్థుల వేషధారణలు

గరుగుబిల్లి: మండలంలోని చిలకాం ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆటపాటలతో సందడి చేశారు. హాస్యనటుడు, మెజీషియన్ బొబ్బిలి దామోదరరావు ఇంద్రజాల ప్రదర్శన ఆకట్టుకుంది. కార్యక్రమంలో హెచ్‌ఎం ఎం.మహేష్, ఉపాధ్యాయులు కె.రామ్మోహనరావు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### రైతులకు అందుబాటులో సాగు యంత్రాలు



బొడ్డగూడలో యంత్రపరికరాలను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారులు

భామిని: రైతులు సాగులో వినియోగానికి వీలుగా వ్యవసాయ యంత్రాలను అద్దె ప్రాతిపదికన ఇస్తున్నట్లు వ్యవసాయశాఖ సంచాలకులు కె.రత్నకుమారి తెలిపారు. మండలంలోని బొడ్డగూడ, నల్లరాయిగూడ, నులకజోడు గ్రామాల్లో వైఎస్సార్ యంత్రసేవా కేంద్రాల్లో ఉన్న వ్యవసాయ యంత్రాలను సోమవారం పరిశీలించారు. అనంతరం రైతుఉత్పత్తి సంఘాల రైతులతో మాట్లాడారు. రైతు సంఘాలకు 40 శాతం రాయితీపై యంత్ర పరికరాలు అందజేస్తున్నట్లు వివరించారు. మిగిలిన మొత్తంలో సంఘం 10 శాతం చెల్లిస్తే.. బ్యాంకు రుణం కింద 50 శాతం మంజూరు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పాలక ఉషారాణి, కొత్తూరు డీసీసీబీ మేనేజర్ ప్రసన్నలక్ష్మి, ఎఫ్‌ఓ ధర్మారావు, ఏఓ కె.సింహాచలం, వీఏఏలు పాల్గొన్నారు.

### ఫైర్‌సేఫ్టీ మాక్‌డ్రిల్



అగ్ని ప్రమాద బాధితులను రక్షించే విధానంపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

పాలకొండ రూరల్: అగ్ని ప్రమాదాలు సంభవించినపుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అగ్నిమాపకశాఖ సిబ్బంది అవగాహన కల్పించారు. స్థానిక రవీంద్రభారతి విద్యా సంస్థలో సోమవారం మాక్‌డ్రిల్ నిర్వహించారు. అగ్నిప్రమాదాలకు కారణాలు, మంటలు వ్యాప్తి చెందకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మంటల్లో చిక్కుకున్న వారిని ఎలా రక్షించాలి తదితర అంశాలను ప్రాక్టికల్‌గా వివరించారు. కార్యక్రమంలో అగ్నిమాపక అధికారి జామి సర్వేశ్వరరావు పాల్గొన్నారు.

### ఉద్యాన పంటల సాగుపై అవగాహన



మాట్లాడుతున్న ఉద్యానవనశాఖ అధికారి అమరేశ్వరి

వీరఘట్టం: ఉద్యానవన పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాల్సిన ఆవశ్యకత ఉందని ఆశాఖ డివిజినల్ అధికారి కె.అమరేశ్వరి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం రైతు ఉత్పత్తిదారుల సంఘం సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆధునిక సాగు పద్ధతులు, నూతన వంగడాలను రైతులకు పరిచయం చేయాలని సూచించారు. పంటనష్టం జరిగినట్లయితే వెంటనే నివేదికలు తయారు చేయాలని ఉన్నతాధికారులకు అందించాలన్నారు.



సీతంపేట: జజ్జువ గ్రామంలో ఓ ఇంటికి జగనన్న స్టిక్కర్ అతికిస్తున్న ఎమ్మెల్యే కళావతి



భామిని: బౌరికాలనీలో నవరత్న పథకాలపై వాకబు చేస్తున్న పార్టీ నాయకులు



వీరఘట్టం: రేగులపాడులో ప్రభుత్వ సంక్షేమ పథకాల కరపత్రాలను పంపిణీ చేస్తున్న సచివాలయ కన్వీనర్లు

# జగనన్నకే మా మద్దతు..

జనమంతా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మద్దతుగా నిలుస్తున్నారు. సంక్షేమ పథకాల అమలు, ప్రభుత్వ పనితీరుపై ప్రతి ఒక్కరూ సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమంలో భాగంగా సోమవారం పలు గ్రామాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ప్రభుత్వ పనితీరు ఎలా ఉందని అడగ్గా.. బాగుందని ప్రతి ఒక్కరూ బదులిచ్చారు. మా నమ్మకం నువ్వే జగన్ అంటూ సీఎం జగన్ ఫొటోలను ఇంటి గోడలపై అంటించుకున్నారు. అలాగే మిస్డ్‌కాల్ ఇచ్చి వైఎస్సార్‌సీపీకి మద్దతు తెలిపారు.

– సాక్షి నెట్‌వర్క్, పాలకొండ, కురుపాం



కురుపాం: గెడ్డగూడలో ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలు వివరిస్తున్న సర్పంచ్ వి.జ్యోతి, నాయకులు



కొమరాడ: ప్రజలకు సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తున్న సచివాలయ కన్వీనర్ జనార్దనరావు, తదితరులు



గుమ్మలక్ష్మీపురం: కేదారిపురంలో ఇంటింట ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



పాలకొండ రూరల్: మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లతో వెలగవాడ గ్రామస్తులు, వైఎస్సార్‌సీపీ నాయకులు



పాలకొండ: 8వ వార్డులో సంక్షేమ పథకాలపై ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

# అభివృద్ధి, సంక్షేమం ప్రభుత్వానికి రెండు కళ్లు

- ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి
- వజ్జాయిగూడలో 'గడపగడపకు మన ప్రభుత్వం'



గడపగడపకు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కళావతి, పార్టీ నాయకులు

సీతంపేట: అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి అన్నారు. మండలంలోని వజ్జాయిగూడ సచివాలయ పరిధి గెడ్డగూడ, బోయన్నగూడ, జాతాపు జజ్జువ గ్రామాల్లో సోమవారం 'గడపగడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళలు ఎమ్మెల్యేకు హారతిచ్చి స్వాగతం పలికారు. అనంతరం ఆమె ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల ద్వారా ఒక్కో కుటుంబానికి అందించిన లబ్ధిని వివరించారు. ప్రజలతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల నుంచి వచ్చిన వినతులను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వాటిని అక్కడికక్కడే పరిష్కరించేందుకు కృషిచేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత టీడీపీ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు ఆ పార్టీ కార్యకర్తలకు మాత్రమే అందేవని, కానీ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని అన్నారు. వలంటీర్, గ్రామ సచివాలయ వ్యవస్థల ద్వారా పాలన ప్రజల చెంతకు చేర్చిన ఘనత సీఎం జగన్‌మోహన్ రెడ్డికి దక్కిందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో 95 శాతానికి పైగా హామీలను అమలు చేశామన్నారు. పంచాయతీల అభివృద్ధికి కేటాయించిన నిధులతో ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తున్నామన్నారు. కార్యక్రమంలో జెడ్పీ కోఆప్షన్ సభ్యులు లక్ష్మి, ఏఎంసీ చైర్మన్ హెచ్.మోహనరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు రాము, అబ్బాస్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగితే కేసు

కురుపాం: బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగేవారిపై చర్యలు తీసకుంటామని ఎస్సై సీహెచ్ ప్రసాద్ హెచ్చరించారు. మండల కేంద్రంలో సోమవారం డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. రావాడ కూడలిలో ఉన్న పంట పొలాల్లో మద్యం తాగుతున్న వారిని పట్టుకుని కేసులు నమోదు చేశారు. లైసెన్స్ లేకుండా, మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. నిబంధనలు అతిక్రమించిన పలువురిపై అపరాద రుసుం విధించారు.

- జియ్యమ్మవలస: బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన వారిపై కేసులు నమోదు చేయనున్నట్లు ఎస్సై కళాధర్ తెలిపారు. చినమేరంగి, జియ్యమ్మవలస, గరుగుబిల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో నాలుగు రోజుల్లో 37 మందిపై కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. ప్రజలు పోలీసులకు సహకరించాలని, మద్యానికి దూరంగా ఉండాలని సూచించారు.

**డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు**

వీరఘట్టం: వీరఘట్టం-పాలకొండ రోడ్డులో సోమవారం సాయంత్రం పాలకొండ సీ.ఐ మురళీధర్ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేశారు. 40 మందికి తనిఖీలు చేయగా వారిలో ఇద్దరు మద్యం తాగి బైక్‌లు నడుపుతున్నట్లు గుర్తించారు. వారిపై కేసు నమోదు చేశారు. సీఐతో పాటు ఎస్సై కిషోర్‌వర్మ ఉన్నారు.

- భామిని: బహిరంగ ప్రదేశాలలో మద్యం తాగే వారిపై కేసులు నమోదు చేస్తామని ఎస్సై వై.అమ్మాన్‌రావు హెచ్చరించారు. బత్తిలి సమీపంలో బహిరంగంగా మద్యం తాగుతున్న ఐదుగురిపై సోమవారం కేసులు నమోదు చేశారు.



వీరఘట్టం: డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేస్తున్న సీఐ మురళీధర్, ఎస్సై కిషోర్‌వర్మ

**బహిరంగ మద్యపానం నేరం**

పాలకొండ రూరల్: బహిరంగ మద్యపానం చట్టరీత్యా నేరమని ఎస్సై బి.శివప్రసాద్ అన్నారు. సోమవారం రాత్రి సిబ్బందితో కలిసి శివారు ప్రాంతాల్లో తనిఖీలు చేశారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగుతున్న వారిని గుర్తించి కేసులు నమోదు చేశారు. అనంతరం పాలకొండ-విశాఖ, వీరఘట్టం రహదారిలో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్‌లు నిర్వహించి పలువురిపై కేసులు నమోదు చేశారు.

### కళాసీ కుటుంబానికి ఆర్థిక సాయం



మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం చేస్తున్న లారీ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు

భామిని:

స్థానిక ఎఫ్‌సీఐ గోదాంలో కళాసీగా పనిచేస్తున్న గోడో ఆనందు(38) ఈ నెల 13న బస్తా లు మోస్తుండగా గుండెపోటుతో మృతి చెందాడు. ఆయన మృతికి కొత్తూరు లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు సోమవారం సంతాపం తెలియజేశారు. ఆయన కుటుంబానికి రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు సంతోష్‌కుమార్ సాంత్రో, ఎఫ్‌సీఐ సిబ్బంది పాల్గొన్నారు.

# అందరి సహకారంతోనే గ్రామాభివృద్ధి

పాలకొండ రూరల్: అందరి సహకారంతోనే గ్రామాభివృద్ధి సాధ్యమని సర్పంచ్ లోలుగు విశ్వేశ్వరరావు అన్నారు. మండలంలోని అంపిలి గ్రామంలో సోమవారం గ్రామసభ నిర్వహించారు. గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను గుర్తించి ప్రణాళికలు రూపొందించారు. వీధిరోడ్లు, తాగునీరు, ఉపాధి పనులపై చర్చించారు. ఈ సందర్భంగా రైతు భరోసా పొందేందుకు రైతుల వివరాలు నమోదు చేయాలని వైస్ ఎంపీపీ వాకముడి అనీల్‌కుమార్ ఏఓ వాహనిని కోరారు.

**సోమగండిలో..**

సీతంపేట: మండలంలోని సోమగండి గ్రామంలో సోమవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రుతోని మాట్లాడుతూ గ్రామంలో పారిశుద్యం మెరుగుకు కృషి చేయాలన్నారు. ఉన్న నిధులను సద్వినియోగం చేసుకుని పంచాయతీ అభివృద్ధికి అందరూ సహకరించాలని కోరారు. అనంతరం అభివృద్ధి పనుల ప్రణాళికలు రూపొందించారు. కార్యక్రమంలో జెడ్పీ కోఆప్షన్ సభ్యులు లక్ష్మి, ఉపసర్పంచ్ బి.మంజుల తదితరులు పాల్గొన్నారు.



సీతంపేట: గ్రామసభ నిర్వహిస్తున్న సిబ్బంది

**ప్రజల సహకారంతోనే అభివృద్ధి**

భామిని: మండలంలోని లోహరిజోలలో సర్పంచ్ జామి బైరాగి అధ్యక్షతన సోమవారం గ్రామసభ నిర్వహించారు. స్థానిక సమస్యలపై చర్చించారు. ప్రజలకు అవసరమైన పనులు గుర్తించి, వాటిని చేపట్టేందుకు ప్రణాళికలు రూపొందించనున్నట్లు పంచాయతీ కార్యదర్శి లోవ అనసూయ తెలిపారు. అనంతరం పలు తీర్మానాలు చేసి ఆమోదించారు. వీఆర్వో సిర్ల జయరాజ్, వార్డు మెంబర్లు, వలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.



భామిని: లోహరిజోల గ్రామసభలో మాట్లాడుతున్న కార్యదర్శి అనసూయ, సర్పంచ్ బైరాగి

# రైతు ఉత్పత్తిదారు సంఘాల్లో చేరాలి

- ప్రకృతి వ్యవసాయం డీపీఎం పి.షణ్ముఖరాజు

గుమ్మలక్ష్మీపురం: ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులంతా రైతు ఉత్పత్తిదారుల సంఘాల్లో చేరాలని జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రబంధకులు (డీపీఎం) పి.షణ్ముఖరాజు అన్నారు. మండలంలోని పి.ఆమిటి గ్రామంలో జట్టు ట్రస్ట్ వ్యవస్థాపకుడు డి.పారినాయుడు ఆధ్వర్యంలో సోమవారం రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రైతు ఉత్పత్తిదారు సంఘాల్లో చేరడం వల్ల కలిగే ప్రయోజనాలను, సంఘాలకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలపై రైతులకు అవగాహన కల్పించారు. తొలకరి వర్షాలకు ముందు పంటపొలాల్లో నవధాన్యాలు సాగు చేయడం వల్ల భూమి సారవంతంగా మారుతుందన్నారు. పారినాయుడు మాట్లాడుతూ..2023 సంవత్సరాన్ని ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా ప్రకటించిందని, కాబట్టి రైతులంతా చిరుధాన్యాల సాగుపై దృష్టిసారించాలని అన్నారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం డివిజనల్ యాంకర్ జి.అన్నపూర్ణ, సభ్యులు తాడంగి సావిత్రమ్మ, కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.



రైతులకు సూచనలు చేస్తున్న డీపీఎం షణ్ముఖరాజు

### తాగునీటి బోర్ల మరమ్మతులు

జియ్యమ్మవలస: గ్రామాల్లో తాగునీటి బోర్ల మరమ్మతులకు క్రాష్ ప్రోగ్రాం చేపడుతున్నామని ఎంపీడీఓ ఎస్.సురేష్ అన్నారు. మండలంలోని గిరిశిఖర గ్రామాలైన టీకే జమ్ము, పిటిమండ, కొండనిడగళ్లు తదితర గ్రామాల్లో సోమవారం పాడైన బోర్లను బాగు చేయించారు. వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఏదైనా గ్రామంలో బోర్లు పాడైతే వెంటనే తమకు సమాచారం అందిస్తే మెకానిక్ సిబ్బందిని పంపించి బాగుచేయిస్తామన్నారు.



బోరు మరమ్మతులు చేస్తున్న మెకానిక్‌లు

# పోర్టుతో నిరుద్యోగులకు భరోసా : ఎమ్మెల్సీ దువ్వాడ

కోటబొమ్మాళి: మూలపేట పోర్టుతో సుమారు 25 వేలమంది నిరుద్యోగులకు భరోసాతో లభించనుందని, వారి కోసం స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. ఆయన సోమవారం ముఖ్యమంత్రి పర్యటనపై కొత్తపేట రెడ్డి కల్యాణ మండపంలో కోటబొమ్మాళి మండలానికి చెందిన నాయకులతో సమీక్ష నిర్వహించారు. శంకుస్థాపన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. వచ్చే జనానికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని సూచించారు. కార్యక్రమంలో టెక్కలి వైఎస్సార్ సీపీ నాయకుడు చింతాడ గణపతి, వైస్ ఎంపీపీలు బోయిన నాగేశ్వరరావు, దుక్క రోజారాణి, పీఏసీఎస్ అధ్యక్షుడు బాడాన మురళి, మండల కో ఆప్షన్ సభ్యులు రంజాన్ రాజుబాయ్, వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ దుంగ శిమ్మన్న, వైఎస్సార్ సీపీ డాక్టర్స్ సెల్ అధ్యక్షుడు చింతాడ వరుణ్, సర్పంచ్‌లు నూక సత్యరాజ్, గురువెల్లి కేశవరావు, రాంపాత్రుని సావిత్రి, సుంకరి జనార్దన, జి.నాగభూషణరావు, అల్లు కల్యాణి, ఆర్.రంగారెడ్డి పాల్గొన్నారు.

# పకడ్బందీగా 'ఫ్యామిలీ ఫిజీషియన్'

- ఐటీడీఏ పీఓ కల్పనాకుమారి

సీతంపేట: ఫ్యామిలీ ఫిజీషియన్ ప్రోగ్రాంను పకడ్బందీగా అమలు చేయాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కల్పనాకుమారి ఆదేశించారు. ఐటీడీఏ సమావేశ మందిరంలో శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం జిల్లాల వైద్యాధికారులతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఏజెన్సీలో మాతాశిశు మరణాలు లేకుండా చూడాలని, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా ఎనీమియాపై అప్రమత్తంగా ఉండాలన్నారు. పీహెచ్‌సీల్లో డెలివరీల సంఖ్య పెంచేందుకు కృషిచేయాలన్నారు. స్థానిక ఏరియా ఆస్పత్రి భవనాలు, మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి భవనాల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఆస్పత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. ప్రధానమంత్రి మాతృత్వ వందన వికాస్ యోజన కార్యక్రమం సక్రమంగా అమలు జరిగేలా చూడాలన్నారు. రెండు జిల్లాల డీఎంహెచ్‌ఓలు జగన్నాథరావు, మీనాక్షి, డీఎంఓలు శ్యామ్, సత్యనారాయణ, ఏపీఓ రోసిరెడ్డి, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ విజయపార్వతి, ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ బి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



సూచనలు చేస్తున్న ఐటీడీఏ పీఓ కల్పనాకుమారి

# వేసవిలో జాగ్రతలు తప్పనిసరి

- జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ టి.జగన్మోహనరావు

కొమరాడ: ప్రస్తుతం ఎండలు, వడగాలులు అధికంగా ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ టి.జగన్మోహనరావు అన్నారు. మండలంలోని పరుశురాంపురం, చంద్రపీట గ్రామాల్లో జరుగుతున్న ఉపాధిహామీ పథకం పనులను సోమవారం ఆయన పరిశీలించారు. వడదెబ్బకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వేతనదారులకు వివరించారు. వేసవికాలంలో ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉండటం వల్ల శరీరంలో నీటి శాతం పడిపోతుంది. దీనివల్ల పలు రకాల వ్యాధులు ప్రబలే అవకాశం ఉంది. కాబట్టి ప్రజలు జాగ్రతలు పాటించాలన్నారు. పని ప్రదేశంలో తాగునీరు, మజ్జిగ అందుబాటులో ఉంచుకోవాలని, నీడ కోసం టెంట్లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. వడదెబ్బకు గురైతే చర్మం పొడిబారడం, తలనొప్పి, వికారం, స్పృహ కోల్పోవడం జరుగుతుందని, అలాంటప్పుడు ఆ వ్యక్తిని వెంటనే నీడలోకి తరలించి గాలి బాగా తగిలేలా చూడాలన్నారు. స్పృహ ఉన్నప్పుడు మాత్రమే నీరు, ఓఆర్ఎస్ ద్రావణం ఇవ్వాలని సూచించారు. తీవ్రతను బట్టి వెంటనే సమీపంలోని ఆస్పత్రికి తీసుకువెళ్లి చికిత్స అందించాలన్నారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఇళ్లలోనే ఉండాలని, ఒకవేల బయటకు వెళ్లాల్సి వస్తే గొడుగు, వాటర్‌బాటిల్ వెంట తీసుకుని వెళ్లాలని సూచించారు. ఆయన వెంట పీహెచ్‌ఏ విజయగౌరి, క్షేత్ర సహాయకుడు కనకరాజు ఉన్నారు.



చంద్రపీటలో వేతనదారులకు అవగాహన కల్పిస్తున్న డాక్టర్ టి.జగన్మోహనరావు

# గిరిజన స్పందనకు 32 వినతులు

సీతంపేట: ఐటీడీఏలోని ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో సోమవారం జరిగిన గిరిజన స్పందనకు 32 వినతులు వచ్చాయి. ఐటీడీఏ ఏపీఓ రోసిరెడ్డి వినతులు స్వీకరించారు. గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలని లొత్తూరుకు చెందిన మోహనరావు, గెడ్డపై వంతెన నిర్మించాలని మాలువకు చెందిన అప్పలస్వామి అధికారులను కోరారు. అలాగే రామన్నగూడ, మద్యగూడ, తుంబన్నకాలనీ తదితర గ్రామాలకు మంచినీటి సదుపాయం కల్పించాలని గ్రామస్తులు కోరారు. టార్పాలిన్లు మంజూరు చేయాలని మెట్టుగూడకు చెందిన బూదమ్మ, ఐటీడీఏలో ఏదైనా ఉద్యోగం ఇప్పించాలని పాలవలసకు చెందిన నవగ్రావతి, డయాలసిస్ వైద్యఖర్చులు ఇప్పించాలని పెద్దగురువూరుకు చెందిన మహాలక్ష్మి వినతులు అందజేశారు. గిరిజన సంక్షేమ ఇంజినీరింగ్ ఈఈ జి.మురళి, స్పోర్ట్స్ ఇన్‌చార్జ్ జాకాబ్ దయానంద్, సీడీపీఓ రంగలక్ష్మి, పీఏఓ హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



వినతులు స్వీకరిస్తున్న ఏపీఓ రోసిరెడ్డి

### చలివేంద్రం ప్రారంభం

సీతంపేట: మండలంలోని నాయుడుగూడలో సర్పంచ్ సవర అడ్డమ్మ ఆధ్వర్యంలో సోమవారం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొండశిఖర గ్రామాల్లో వేసవిలో ప్రజల దాహార్తి తీర్చేందుకు ఇటువంటి చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సాయికుమార్, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రంథాలయాలను సక్రమంగా నిర్వహించాలి

సీతంపేట: పాఠశాల, కళాశాలల్లో గ్రంథాలయాలు సక్రమంగా నిర్వహించాలని సబ్‌కలెక్టర నూరుల్ కమర్ అన్నారు. స్థానిక గిరిజన గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలలను సోమవారం సాయంత్రం ఆయన ఆకస్మికంగా సందర్శించి లైబ్రేరీలను తనిఖీ చేశారు. అకడమిక్ పుస్తకాలతో పాటు పోటీ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఇంటర్మీడియట్ పరీక్షలు పూర్తయినందున విద్యార్థులకు ప్రస్తుతం ఎంసెట్ కోచింగ్ ఇస్తున్నామని, అందుకు అవసరమైన పుస్తకాలు లైబ్రరీలో అందుబాటులో ఉన్నాయని ప్రిన్సిపాల్ పి.సూర్యకుమారి అన్నారు. అంతకుముందు దిబ్బగూడలో పసుపు ప్రోసెసింగ్ యూనిట్‌ను సందర్శించి అక్కడ పనిచేస్తున్న మహిళలతో కాసేపు ముచ్చటించారు. ఆయన వెంట తహసీల్దార్ ఎస్.నరసింహమూర్తి, ఇతర సిబ్బంది ఉన్నారు.



గురుకుల జూనియర్ కళాశాల రికార్డులు పరిశీలిస్తున్న సబ్‌కలెక్టర్ నూరుల్ కమర్